రక్షణ
# వర్తమానము
సామాన్య క్రైస్తవ మార్గదర్శి
చీఫ్ ఎడిటర్ : తాళ్ళూరి ప్రసన్నకుమార్ B.Com., L.L.B. MLisc. PGWMMT., PGDY
RNI.APTEL No. 15317/2017

సంపుటి : 7 | సంచిక : 8 | ఆగస్టు 2023 | కాకినాడ | 6 పేజీలు | వెల : రూ. 10/-

## సిఎల్ఎఫ్ ఇండియా అంటే ఏమిటి..? ఈ సంస్థ ముఖ్య విధులు ఏమిటి...? ఈ సంస్థ క్రైస్తవులకు ఏవిధంగా ఉపయోగపడుతుంది

**సిఎల్ఎఫ్ ఇండియా** అనే సంస్థ 2018 మార్చి 8వ తేదీన నేషనల్ ట్రస్ట్‌యాక్ట్ ప్రకారం రిజిస్టర్ చేయబడింది. ఈ సంస్థ కేవలం సామాన్య క్రైస్తవుల కోసం ఏర్పాటు చేయబడిన సంస్థ. ఇప్పటి వరకు సామాన్య క్రైస్తవులకు ఒక్క అసోసియేషన్ గాని, సంస్థ గాని లేదు. ఇదే ఇండియాలో మొట్టమొదటి సామాన్య క్రైస్తవుల కోసం ఏర్పాటు చేయబడిన ప్రతిష్ఠాత్మకమైన సంస్థ. ఈ సంస్థ ముఖ్య ఉద్దేశాలు :-

1. బీదలకు సువార్త ప్రకటించడం.,
2. సువార్త ప్రకటింపచేయడం.,
3. బైబిల్ తరగతులు నిర్వహించి,తర్ఫీదు ఇవ్వడం.,
4. క్రైస్తవ సమాజాన్ని ఒకే తాటిపైకి తీసుకొని రావడం.,
5. క్రైస్తవులపై జరుగుతున్న దాడుల విషయంలో స్పందించడం.,వారికి సహాయం అందించడం.
6. ఉచిత న్యాయ సలహా కేంద్రాలు ఏర్పాటు చేయడం.,
7. అనాధపిల్లల శరణాలయం ఏర్పాటు చేయడం.,
8. యూత్,ఉమెన్,చిల్డ్రన్ రిట్రీట్‌లు ఏర్పాటు చేయడం.,
9. కరపత్రాలను పంచేవారికి కరపత్రాలను ఉచితంగా అందించడం,.
10. ప్రతీ గ్రామాలలో ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం,.
11. క్రీస్తును రక్షకునిగా అంగీకరించిన ప్రతీ క్రైస్తవుడు సిఎల్ఎఫ్ ఇండియాలో మెంబర్‌గా చేర్పించడం.,
12. బహిరంగ సభలు నిర్వహించడం,.
13. క్రైస్తవ యువతకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన పథకాలు అందేలా కృషిచేయడం.,14.క్రైస్తవ యువతకు ఉద్యోగ కల్పన ఏర్పాటు చేయడం.,
14. ఆపదలో ఉన్న వారికి ఉచితంగా బ్లడ్ అందుబాటులో ఉంచడం.,
15. ప్రతీ రోజు ఉదయకాల ప్రార్ధన అన్ని ప్రాంతాలలో జరిగేలా టీమ్‌లను ఏర్పాటు చేయడం.,
16. ఫ్రీ కాన్ఫెరెన్స్ కాల్ యాప్ ద్వారా ప్రతీ ఉదయం ,సాయంత్రం వాక్య పరిచర్య ద్వారా సువార్త ప్రకటించడం.,
17. ప్రార్ధనా అవసరతలకు ప్రత్యేక ప్రేయర్ టీమ్స్ ఏర్పాటు చేయడం,.
18. వర్తమానం క్రైస్తవ మాస పత్రిక ద్వారా తెలుగు రాష్ట్రాల క్రైస్తవ విశేషాలు,అందరికి ఉపయోగపడే అనేక అశక్తికరమైన వార్తలు,బైబిల్ జ్ఞానాన్ని పొందుకునే విధంగా ఆర్టికల్స్ ప్రచురించడం.
19. పడిపోయిన,పాడైపోయిన సంఘాలను తిరిగి కట్టేలా కాపరుల సహాయాన్ని కోరడం,.
20. ప్రతీ క్రైస్తవుడు ఒక్కసారైనా ఇశ్రాయేలు దేశమునకు వెళ్ళడానికి కావలసిన మార్గాలను ఏర్పాటు చేయడం.
21. ప్రైవేటు ఉద్యోగాలు కల్పించడం.,
22. ఉచితంగా వివాహ సంబంధాలు ఏర్పాటు నిమిత్తం వేదక ఏర్పాటు చేయడం.
23. అధికార పార్టీల మద్దతుతో క్రైస్తవులపై దాడుల జరగకుండా చూడడం.
24. పేదలకు సహాయం అందిచడం,
25. అనాధలకు,వృద్ధులకు,విధవరాండ్రకు సహాయం చేయడం.
26. విధవరాండ్రకు చేతి వృత్తి పనులలో శిక్షణ తరగతులు ఏర్పాటుచేయడం.
27. చదువుకునే పిల్లలకు స్కూల్,మరియు కాలేజ్ పుస్తకాలు,స్కాలర్‌షిప్‌లు ఉచితంగా పొందుకునే విధంగా సలహాలు మరియు అందించే సంస్థల వివరాలు తెలియజేయడం.
28. చదువుకుంటున్న యౌవ్వనస్తులు ఏవిధంగా వారి జీవితాలలో ఎదగడానికి ఏ విధ్యను అభ్యసించాలో దాని నిమిత్తము హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటుచేయడం....

ఇలా అనేక విషయాలలో క్రైస్తవుల పక్షాన రాయబారిగా ఈ సంస్థ పనిచేస్తుంది. ప్రతీ క్రైస్తవునికి ఒక ఆధారం (లేక) ఒక వేదిక (లేక) ఇన్‌ఫర్మమేషన్ ఇచ్చే వేదికగా,ఈ సంస్థ పనిచేస్తుంది. ఇప్పటి వరకు అనేక క్రైస్తవ సంస్థలు **కేవలం కుల,జాతి,రాజకీయ,వర్గ ప్రాతిపదికన** పనిచేస్తున్నాయి. చాలా క్రైస్తవ సంస్థలు స్థాపించబడి నడపలేక మూసివేసిన సంస్థలు, చతికిల పడిన సంస్థలు చాలానే ఉన్నాయి. కానీ కుల,జాతీ,రాజకీయ,డినామినేషన్లలకు,వర్గాలకు అతీతంగా అందర్నీ కలుపుకుని అందరూ సమానమే అనే దృష్టి కోణంలో పనిచేసే సంస్థ ఈ సిఎల్ఎఫ్ ఇండియా.

## క్రిస్టియన్ లీడర్స్ ఫోరం ఇండియా (సామాన్య క్రైస్తవుల వేదిక)

యేసుక్రీస్తు పరిశుద్ధ నామములో దేవుని పిల్లలైన వర్తమానము పత్రిక పాఠకులలైన మీ అందరికి వందనాలు. నా పేరు తాళ్ళూరి ప్రసన్న కుమార్ నేను ఈ పత్రిక ఛీఫ్ ఎడిటర్‌ని. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ ఛైర్మన్‌ని, నా పాటలు, నా ప్రసంగాలు ఒకవేళ మీరు వినాలి అనుకుంటే కచ్చితంగా యూట్యూబ్‌లో తాళ్ళూరి ప్రసన్నకుమార్ అని టైప్ చేస్తే మీరు చూడగలుగుతారు. తప్పకుండా సబ్‌స్క్రైబ్ చేయండి. దేవుని మహాకృపను బట్టి దేవుడు నాకిచ్చిన దర్శనం మరియు దేవుడు నన్ను ప్రేరేపించి పురికొల్పి నాహృదయంలో దేవుడు పెట్టిన ఆలోచన ప్రకారం నేను సామాన్య క్రైస్తవుల కొరకు ఏదైనా ఒక సంస్థ ఏర్పాటు చేయాలని దేవుని చిత్తము కోసం ప్రార్ధన చేశాను. దేవుడు అన్నింటిని సమకూర్చి సంస్థ స్థాపనకు కావలసినవన్ని ముందుగా సిద్ధపరచబడినట్లుగా కార్యాలను జరగడం చూచి దేవునిని బట్టి నేను ఎంతో సంతోషిస్తున్నాను. ఈ సంస్థ ఏర్పాటు చేయడానికి ముఖ్యకారణం సామాన్య క్రైస్తవులకు ఒక వేదిక ఉండాలి. ఆ వేదిక ద్వారా దేనినైనా పొందుకోవాలి. ప్రోత్సహించబడాలి. దేవునిలో సరిగా నడవాలి. ఆత్మలో బలపరచబడాలి.రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులను సక్రమంగా పొందుకోవాలి. ఈ భూమి మీద స్వేచ్ఛగా జీవించాలి. క్రైస్తవులుగా రక్షణపొందినందుకు ప్రతీ విశ్వాసి దేవునిని మహిమపరచాలి. అలా దేవుని నామము మహిమపరచాలంటే సామాన్య క్రైస్తవులకు ఒక వేదిక ఉండాలి. నాకు సంస్థ ఉంది నా అవసరతలో నన్ను ఆదుకొనే ఒక వేదిక ఉ ందని దేవునిని బట్టి అతిశయించాలి. అలా అతిశయించాలి అంటే ఒక సంస్థను అనగా సామాన్య క్రైస్తవ వేదికను ప్రజలకు పరిచయం చేయాలని క్రిస్టియన్ లీడర్స్ ఫోరం అనే సంస్థను మీ ముందుకు తీసుకుని వచ్చాను. ఇది మన సంస్థ దీని ద్వారా ప్రతీ ఒక్కరూ తమ అవసరతలు,ఆత్మీయ మేలులు, వ్యక్తిగతంగా ఎదగడానికి, ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు స్వయంగా పొందుకోవడానికి ఇది వేదిక. కాబట్టి ప్రతీ ఒక్కరూ దీనిలో సభ్యులుగా చేరండి.చేర్పించండి. కలిసి పోరాడదాం. మన హక్కులను కాపాడుకుందాం. దేవుని సువార్త పరిచర్యలో దైవజనులతో ఆత్మల రక్షణకు పాటుపడదాం.

## సి.ఎల్.ఎఫ్ ఇండియాలో ఎందుకు చేరాలి...?

సిఎల్ఎఫ్ ఇండియాలో ఎందుకు చేరాలంటే పాస్టర్లకు వేదికలు ఉన్నాయి. అసోసియేషన్‌లు ఉన్నాయి. వారి కోసం పోరాడే పెద్ద పెద్ద సంస్థలు ఉన్నాయి. కానీ సామాన్య క్రైస్తవునికి వేదికలు లేవు,అసోసియేషన్లు లేవు, సంస్థలు లేవు. మరి సామాన్య క్రైస్తవుడికి ఏదైనా అవసరమైనప్పుడు సంఘ కాపరి దగ్గరకు వెళ్ళి సహాయం అడుగుతున్నారు. కానీ కొన్ని సందర్భాలలో కాపరికి కూడా అది కష్టతరమౌతుంది. ఒకసారి ఆలోచించండి.... ఏ ఒక్క క్రైస్తవ సంస్థ అయిన సామాన్య క్రైస్తవులకు బాసటగా నిలువబడి వారి అవసరతలు తీర్చడానికి మార్గాలను చూపించిందా...? లేదు. కాబట్టి ఈ విషయమును గుర్తించిన సిఎల్ఎఫ్ ఇండియా సంస్థ మీ ముందుకు వచ్చింది. కాపరులకు ఏవిధంగా సంస్థలు ఉన్నాయో అదే విధంగా సామాన్య క్రైస్తవులమైన మనకు ఒక సంస్థ ఎందుకు ఉండ కూడదు...? అని ఆలోచనతో ఈ సంస్థను ప్రారంభించడం జరిగింది. ఈ సంస్థలో జాయిన్ అవ్వడం వల్ల అన్ని కులాలకు, మతాలకు ఏవిధంగా యూనియన్లు ఉండి ఏవిధంగా వారి హక్కుల నిమిత్తం పోరాడి హక్కులు సాధించుకుంటారో అదే విధంగా ఈ సంస్థ క్రైస్తవులందిరి కోసం వారి హక్కుల సాధన కోసం,మన మనుగడ ప్రపంచానికి తెలియపరచడం కోసం, మన గొంతు వినిపించడం కోసం... యేసుక్రీస్తుని రక్షకునిగా అంగీకరించిన ప్రతి పౌరుడు,పౌరురాలు(విశ్వాసులు) ఖచ్చితంగా ఈ సంస్థలో బాగస్వామ్య కావాలి. ప్రతీ క్రైస్తవుడు నాకు ఒక సంస్థ ఉంది అని ధైర్యంగా తల ఎత్తుకుని జీవించాలి. అంతేకాకుండా దీని ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రభుత్వం నుండి నేరుగా పొందుకోవడానికి, మన అవసరాలు గౌరవప్రధమైన రీతిలో తీర్చుకోవడానికి ఈ సంస్థ దోహదపడుతుంది. దీని ద్వారా క్రైస్తవుల మనోభావాలు దెబ్బతినకుండా,వారి మనోభావాలు గౌరవించేలా ఈ సంస్థ కృషిచేస్తుంది. ఈ సంస్థలో ఉండడం వల్ల క్రైస్తవులమైన మనకు ప్రత్యేక గుర్తింపు నివ్వాలని ప్రభుత్వం తన దృష్టి కోణాన్ని మార్చుకుంటుంది. క్రైస్తవుల పక్షాన నిలబడుతుంది. ఇది కేవలం మనమందరం ఏకతాటిపైకి రావడమే మనముందున్న పెద్ద సవాలు.

### ఎడిటోరియల్

## ఐక్యతను పరిమళింప చేయడమే లక్ష్యంగా....?

ఐక్యతను పరిమళింప చేయడమే లక్ష్యంగా సిఎల్ఎఫ్ ఇండియా మీ ముందుకు వస్తుంది. ఐక్యత కోసం కీర్తనాకారుడు ఇలా అంటాడు సహోదరులు ఐక్యత కలిగి ఉండుట ఎంత మేలు..? ఎంత మనోహరం అది అహరోను గడ్డం మీదనుండి కారిన పరిమళ తైలమువలె ఉండును అని వాక్యం ద్వారా మనం స్పష్టంగా తెలుసుకోవచ్చు. చిన్నప్పడు స్కూల్లో మనం నేర్చుకున్న పాఠాలలో కలిసి పోరాడితే సింహం కూడా పారిపోతుందని విన్నాము. దేవుని వాక్యం కూడా అదే చెప్తుంది. ఒక్కరిగా వెళ్లకుండా ఇద్దరు లేక ముగ్గురుగా ఎక్కడికైనా వెళ్లండి అని బైబిల్ మనకు బోధిస్తుంది. నిజమా...? ఒక్కరిగా వెళ్లి ఏదైనా మనం సాధించగలమా...? అది అన్ని సందర్భాలలో జరగదు. ఏ కార్యమైన విజయవంతం చేయాలనంటే దేనినైనా ధైర్యంగా ఎదిరించాలంటే మన హక్కులను మనం పొందుకోవాలంటే మనం ఐక్యంగా ఉన్నప్పుడే అది సాధ్యం అవుతుంది. దైవసేవకులకు అసోసియేషన్లు చాలా ఉన్నాయి. ప్రతి దైవజనుడు ఏదో ఒక సంస్థలో భాగస్వామిగా ఉన్నాడు. కానీ సామాన్య క్రైస్తవుడికి ఏ సంస్థ లేదు. దేనినైన పొందుకోవాలంటే....ఏదైనా అవసరం తీర్చబడాలంటే..ఏ సమాచారమైన పొందుకోవాలంటే..ధైర్యంగా మాకు ఒక సంస్థ ఉంది. మేము దాని ద్వారా మా హక్కులను,మా అవసరాలను, తీర్చుకోవడానికి మాకు ఒక వేదిక ఉంది అనే ధైర్యము నేటి సామాన్య క్రైస్తవునికి లేదు. ఆ ధైర్యంను కలిగించడానికి సిఎల్ఎఫ్ ఇండియా నడుం బిగించింది. నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించు అన్న దేవుడుచ్చిన ప్రధానమైన ఆజ్ఞలలో ఒక్కటైన ఈ ఆజ్ఞ ద్వారా క్రైస్తవ సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకుని వచ్చి సహోదరుల ఐక్యతను చాటి చెప్పడానికి సిఎల్ఎఫ్ ఇండియా ఏర్పాటు చేయబడి మీ ముందుకు వచ్చింది. ఒక సంస్థ ద్వారా అతి సులువుగా ప్రేమను పంచడం తెలియజేప్పవచ్చు..క్రీస్తు ప్రేమను చూపించుటలో విఫలమౌతున్న క్రైస్తవ విశ్వాసిని బట్టి యేసుక్రీస్తు ప్రభులవారు ఆయన ఆవేదనను ఇలా ప్రశ్నించారు.... నేను దప్పిగొన్నాను నాకు నీళ్లు ఇచ్చారా..? ఆకలిగొన్నాను ఆహారం పెట్టారా...? చెరలో ఉన్నాను పరామర్శించారా...? వస్త్రహీనుడనై ఉన్నాను వస్త్రం ఇచ్చారా...? ఈ కార్యక్రమాలన్ని క్రైస్తవునిగా రక్షింపబడిన వ్యక్తి చేయాలి కానీ చేయడం లేదు. అది భారం కావచ్చు, ప్రోత్సాహం లేకకావచ్చు. కానీ 100మంది కలిస్తే మనిషి 10రూపాయలు ఇస్తే కష్టంలో ఉన్న వ్యక్తికి 1000రూపాయలు సాయం చేయవచ్చు. శ్రమలో ఉన్న వ్యక్తికి కష్టం తీరుతుంది. దేవుని వాక్యం నేరవేర్చినవారౌతాము.ఆ దీవెన తిరిగి మనం పొందుకోవడానికి మనం సిద్దపడచ్చు. అదేవిధంగా ఒకరోజు మనం పొందుకోవచ్చు. కేవలం డబ్బు అనే అంశాన్ని తీసుకోవద్దు మానవ జీవన విధానంలో, యాత్ర జీవితంలో కానీ ఎన్నో శరీర అవసరతలు,ఆత్మీయ అవసరతలు తీర్చబడడానికి అందరూ కలిసి ఒక వేదికపై ఉండుట ద్వారా అనేక అద్భుతాలు చేయగలుగుతాము. కాబట్టే దేవుని వాక్యం స్పష్టంగా చెప్తుంది. ఐక్యత అహరోను గడ్డము మీదనుంచి కారిన పరిమళ తైలం వలె ఉంటుందనటంలో అతిశయోక్తికాదు. లోతుగా ఆలోచించండి.....పోయేదేముంది 10 రూపాయలు కదా...? దాని వల్ల ఒక ఆత్మ రక్షింపబడుతుంది.ఆదరణ పొందుతుంది. శ్రమ తీరుతుంది. తద్వారా దేవునిలో బలపరచబడతారు.దేవునిలో స్థిరంగా ఉంటారు. అలా చేయుట ద్వారా దేవుని దీవేనలు మెండుగా మనం పొందుకుంటాము. ఇన్ని ఆశీర్వాదాలు ఐక్యతలో నిక్షిప్తమై ఉన్నాయి. కాబట్టి ఖచ్చితంగా ప్రతీ ఒక్కరూ సిఎల్ఎఫ్ ఇండియాలో సభ్యులుగా చేరండి. చేర్పించండి.అందరం కలిసి దేవుని వాక్యాన్ని నేరవేర్చుదాం.. దేవుని వాక్యపు వెలుగులో కృపను పొందుకుందాం. దేవుడు మిమ్ములను సరైనా మార్గములోనికి నడిపించి దీవించును గాక..? ఆమెన్

**చీఫ్ ఎడిటర్ :**
**తాళ్లూరి ప్రసన్న కుమార్**



# మీ హక్కులు నెరవేరడం లేదా..? ఐతే ఇలా చేయండి..?

## ప్రభుత్వ అధికారులు సక్రమంగా పౌరుల అవసరాలు తీర్చకపోతే అందుకు తగ్గ చర్యలు పౌరులే తీసుకోవచ్చు.

**ఒక్కసారి ఇది చూడండి :** ఈ మధ్య కొంత మంది మేము పలానా సర్టిఫికెట్ కోరుతూ రెవిన్యూ ఆఫీసర్‌కి ఫిర్యాదు చేసాం. పలానా డిపార్ట్మెంట్‌కి ఫిర్యాదు చేసాం కానీ పట్టించుకోవడం లేదు అని చెబుతున్నారు. అందుకే మీ అందరికి ఒక ముఖ్యమైన చట్టం కోసం చెబుదామనుకుంటున్నాము.

**పౌర సేవా హక్కు పత్రం అనే చట్టం మనకు ఒకటి ఉంది.** ఇది చాలా చాలా విలువైనది. ఉదాహరణకు మన వీధిలో లైట్ వెలగడం లేదు. అప్పుడు మనం ఏం చేస్తాం అధికారులకు చెబుతాం. వారు వినకపోతే కౌన్సిలర్‌కో చైర్మన్‌కో చెబుతాం. ఆయనా పట్టించుకోకపోతే ఎమ్మెల్యే కో, కలెక్టర్ కో, మంత్రి కో చెప్పుకుంటాం. మరి వాళ్ళు కూడా పట్టించుకోకపోతే? అప్పుడు ఏమి చేయాలి...? మన ఖర్మ ఇంతే అని సరిపెట్టుకోవాలా? అలాగే కొన్ని సమస్యలు చిన్నవిగా ఉంటాయి. ఇబ్బంది మాత్రం ఎక్కువగానే ఉంటుంది. ఎవరూ పట్టించుకోకపోతే ఏ కలెక్టర్ దృష్టికో తీసుకువేళదాం అనిపిస్తుంది. మరలా అంతలోనే ఇంత చిన్న విషయం కలెక్టర్ వరకు తీసుకువెళ్లాలా అనిపిస్తుంది. అలాంటప్పుడు ఏమి చేయాలో అర్థం కాదు....! వీటన్నింటికి ఒక పరిష్కారం ఉంది. అదే పౌర సేవా హక్కు పత్రం. ఈ చట్టాన్ని మనం వినియోగించుకోవాలంటే మనమంతా ఒక ముఖ్యమైన విషయాన్ని అలవాటుగా చేసుకోవాలి. మనం నోటి మాటగా ఫిర్యాదు చేయడం మానుకోవాలి. కాగితంపై సమస్యను రాసి దాన్ని అధికారులకు ఇచ్చేటప్పుడు స్వీకృతి రసీదు తీసుకోవాలి. జిల్లా ఆఫీస్ మ్యానువల్ పేరా26 (ఏ) ప్రకారం ఏ ప్రభుత్వ ఉద్యోగికి అయినా మనం పిర్యాదు చేసినప్పుడు మనం కోరితే వారు తప్పనిసరిగా స్వీకృతి రసీదు ఇవ్వాలి. పోలీస్ వారైనా సరే ఇవ్వవలసి ఉంటుంది. అంటే మనం పిర్యాదు రాసిన తరువాత దాన్ని ఒక జిరాక్స్ తీసి అసలు కాగితాన్ని అధికారులకు ఇచ్చి జిరాక్స్ పేపర్‌పై ఐ రిసీవ్డ్ దిస్ కాపీ అని వారితో రాయించుకుని అధికారి/గుమస్తా ఎవరైతే వారితో సంతకం పెట్టించుకుని వారి హోదా వివరంగా రాసి రౌండ్ స్టాంప్ వేసి ఇవ్వమని అడగాలి. ఇప్పుడు మీరు అధికారికంగా ఒక పిర్యాదు చేసినట్లు లెక్క. నోటి మాటగా చెప్పినా లేదా కాగితంపై రాసి రిసీవ్డ్ కాపీ తీసుకోకపోయినా మీరు పిర్యాదు చేయనట్టే లెక్క. అంటే ఇప్పుడు మీరు ఒక కాగితం పై లైట్ వెలగడం లేదని పిర్యాదు రాసి అది మున్సిపల్ కమీషనర్‌కో, డిస్పచ్ క్లర్క్‌కో ఇచ్చారు. ఆయన మీకు రిసీవ్డ్ కాపీ రాసి ఇచ్చారు. ఆ తరువాత 5 నెలలు గడిచాయి. అయినా కానీ ఆ లైట్ వెలగలేదు. ఇప్పుడు మీరు ప్రభుత్వం నుండి మీకు వ్యక్తి గతంగా 7400రూ॥. వసూలు చేసుకునే హక్కు ఉంటుంది. ఎందుకంటే లైట్ నిబంధనలు ప్రకారం2 రోజుల్లో వేయాలి. అలా వేయకపోతే రోజుకు ఆలస్యానికి గాను అపరాధ రుసుముగా 50 రూపాయలు చెల్లించాలి. మొదటి నెల వారికి ఇచ్చిన 2 రోజుల గడువు తీసివేస్తే మిగతా 28 రోజులకు 1400రూ. మీకు చెల్లించాలి. అలాగే మిగతా నెలలు నెలకు 1500రూ. అపరాధ రుసుమును అంటే 6000 రుపాయిలు ఇవ్వాలి. వెరసి మొత్తం 7400 రూపాయలను సదరు ఆలస్యానికి ఎవరు కారకులతే వారు ఈ మొత్తాన్ని దరఖాస్తు చేసిన వ్యక్తికి ఇవ్వాలి. ఈ మొత్తాన్ని ప్రభుత్వం అతని జీతం నుండి కట్ చేసుకుంటుంది. ఇలా పది రోజులు ఆలస్యం చేస్తే 500 ఇవ్వాలి. ఎన్ని రోజులు అయితే అన్ని 50లు ఇవ్వాలి. ఈ చట్టాన్ని ఒక్కసారి అమలు చేసి చూడండి. ఆ తరువాత మీకు ఎవరి సహాయం అక్కరలేకుండా చేసిన వెంటనే సమస్యలు పరిష్కరమవుతాయి. ఇది పోలీస్ రెవిన్యూ, మున్సిపాల్, గ్రామ పంచాయతీ, ఇలా అన్ని డిపార్ట్మెంట్‌లకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోను వారు పేర్కొనే సిటిజన్ చార్టర్‌లో ఉన్న అన్ని అంశాలకు ఈ చట్టం వర్తిస్తుంది.

# సి.ఎల్.ఎఫ్. ఇండియాలో మోషే,యెహోషువా లాంటి నాయకులు కావలెను...?

## ప్రతీ ప్రాంతం నుండి చైర్మన్స్ కావలెను...ఉండాల్సిన అర్హతలు....?

**కాకినాడ,వర్తమానము,2023 :-**

1. మీ రాష్ట్రానికి(లేక) మీ జిల్లాకు (లేక) మీ నియోజకవర్గానికి (లేక) మీ మండలానికి, (లేక) మీ సిటికి (లేక) మీ గ్రామానికి మోషే,యెహోషువా వలే క్రైస్తవ సమాజానికి నాయకత్వం వహించాలని అనుకుంటున్నారా...?
2. ఆర్థికంగా ఆశీర్వదించబడ్డాను. సువార్త అందింపజేయగలిగే సామర్థ్యం ఉంది...కానీ నాకు ఒక వేదిక లేదు ఉంటే బాగుండును అని అనుకుంటున్నారా...?
3. దేవుడు నాకు అన్ని ఇచ్చారు. నేను క్రీస్తు కొరకు సాక్షిగా వాడబడాలి అందరిలో మంచి పేరు పొందాలి అని అనుకుంటున్నారా...?
4. నేను దేవుని కొరకే జీవించాలి దేవుని పిల్లలకు నేను సేవచేయాలి. బీదలను ఆదరించాలి. సంఘకాపరులకు సహకారిగా ఉండి సంఘాలా అభివృద్ధికి,ఆత్మల రక్షణలో నమ్మకంగా పనిచేయాలనుకుంటున్నారా...?
5. అసలు నేను దేవుని పనికి ఉపయోగపడతానా...? దేవుడు నన్ను వాడుకుంటారా...? నా సామర్థ్యం ఏమిటి...? నేను దేవునికి ఏ విధంగా ఉపయోగపడతాను. దేవుని పరిచర్య చేయడానికి నాకు అవకాశం ఉంటుందా...? ఇలా మీలో మీరే కలవరపడుతున్నారా...? ధైర్యం తెచ్చుకొండి మీ కొరకే ఈ వేదిక ఏర్పాటు చేయబడింది. రండి కలిసి పనిచేద్దాం. దేవుని సేవలో పేరు ఎన్నిక కలిగిన వారిగా చరిత్ర సృష్టిద్దాం.


ఒకవేళ ఈ ఆలోచనతో ఉంటే వెంటనే సిఎల్ఎఫ్ ఇండియా మీకు ఆహ్వానం పలుకుతుంది. వెంటనే సంప్రదించండి. మీ వివరాలు తెలియపరచండి.


**కావల్సిన అర్హతలు: -**


1. దేవుని సేవాపరిచర్యలో వాడబడాలి అనుకున్నవారు,
2. ఆర్థికంగా స్థిరపడినవారై ఉండాలి.(మీకు కావలసిన హోదాను బట్టి).
3. వాక్య అనుభవం ఉండాలి.
4. రక్షణ పొందినవారై ఉండాలి.
5. మీ సంఘ కాపరి ఆమోద ధృవపత్రం సమర్పించాలి.
6. ప్రార్థనా అనుభవం ఉండాలి.
7. మానవత్వం కలిగి ఉండాలి.
8. సేవా దృక్పథం కలిగి ఉండాలి.
9. అందర్ని కలుపుకుని వెళ్ళే మనస్సు ఉండాలి.
10. కుల,జాతి,మత,రాజకీయ,వర్ణ,వర్గాలకు అతీతంగా పనిచేయాలి.


# పరిశుద్ధ బైబిల్ మరియు సంఘ చరిత్ర

# HISTORY OF THE HOLY BIBLE AND CHURCH




దేవుడు మరియు దేవుని మాట/వాక్యము అనబడే మాట అందరమూ తరచుగా వాడుతూ ఉంటాము. అయితే, ఇవి లోకము యొక్క విధానములో మనము ఒక్కసారి ఆలోచిస్తే ఈ 'దేవుడు మరియు దేవుని వాక్యము' అను రెండు విషయాలు చాలా వివాదాస్పదముగా ఉంటాయి. ఇందు విషయ ములో మనము తర్కబద్ధముగా ఆలోచించ వలసిన, మన అంతరంగములో చర్చజరుపు కొని మరియు ఇతరులతో చర్చించవలసిన ముఖ్యమైన 4 అంశములు ఉన్నవి. ఒక విషయాన్ని కేవలము మన వైపునుండేగాక, ఇతరులవైపునుండికూడా ఆలోచించాలి; అయితే మనము ఆలోచించేది దేవుడు మరియు ఆయన వాక్యమును గూర్చిన అంశములనుగూర్చి అని గమనించుకోవాలి, ఇందుకు మనకు సహాయముచేయుటకు దేవుడు ఆత్మస్వరూపిగా ఎల్లప్పుడూ తోడైయుంటానని విశ్వసించినవారందరికీ తన నడిపింపును వాగ్ధానముచేశాడు (యోహాను సువార్త 16:13).

(1) అసలు దేవుడు ఎవరు?

(2) దేవునిగూర్చి మానవాళికిఉన్న సరియైన మరియు శాస్వతమైన ఆధారము ఏమిటి? (3) పరిశుద్ధ గ్రంధమైన బైబిల్ దేవునికి మరియు ఆయన వాక్యమనకు ప్రాధమికమైన మరియు ప్రాముఖ్యమైన ఆధారమైతే, ఆ గ్రంధాన్ని దేవుడు ఏ రీతిగా/ ఏ విధానములో మనకు అనుగ్రహించాడు?

4. ఈ పరిశుద్ధ గ్రంధమైన బైబిల్‌కు 66 పుస్తకాలు మాత్రమే ఎందుకు ఉండాలి, ఈ గ్రంధాన్ని అర్ధము చేసుకొనవలసిన విధము ఏమిటి?

**ఇప్పుడు మనము చాలా ప్రాముఖ్యమైన అంశములలో మొదటిదానికి వచ్చాము, దీనినే 'బైబిల్ గ్రంధముయొక్క ప్రామాణికత' అంటాము.**

1. బైబిల్ అంతయూ పరిశుద్ధాత్మచే ప్రేరేపించబడి వ్రాయబడినందున, అందులో ఇవ్వబడిన (దేవుడు మరియు ఆయనచే ప్రేరేపించబడిన రచయితలచే) స్వయముగా ప్రకటింపబడిన చారిత్రక మరియు శాస్త్రీయ విషయములు/రుజువులు.

2. ఈ ప్రపంచంలో దైవిక నిబంధనలతో కూడిన అన్ని బైబిల్ సెమినరీలు మరియు బైబిల్ యూనివర్సిటీలు నేటికీ వెంబడిస్తున్న ముఖ్యాంశాలు.


3. అపొస్తలుల తరువాత వెనువెంటనే బైబిల్ గ్రంధమును సమకూర్చు పనిలో దేవునిచే వాడబడిన సెయింట్: ఇగ్నేషియస్ ఆఫ్ యాంటియోక్ (క్రీ॥శ 35- క్రీ॥శ 108), బైబిల్ మరియు క్రైస్తవ చరిత్రనుగూర్చి అధికముగా ప్రస్తావించిన ప్రసిద్ధ చరిత్రకారుడైన జోసిఫస్ ఫ్లేవియస్ (క్రీ॥శ 37- క్రీ॥శ 108), బైబిల్ గ్రంధమునుగూర్చి మొదటిసారిగా విస్తారమైన కామెంటరీని ఈ ప్రపంచానికి మొదటి సారిగా అందించిన ఒరిగెన్ ఆఫ్ అలెగ్జాం డ్రియా (క్రీ॥శ 184- క్రీ॥శ 253) మరియు పూర్తి 66 గ్రంధముల బైబిల్ ప్రపంచానికి అన్ని రుజువులతో మొదటిసారిగా గ్రీకు భాషలో మనకు చూపిం చిన అలెగ్జాండ్రియన్ బిషప్ అతనేషియన్ (క్రీ॥శ 296- క్రీ॥శ 373) మొదలుకొని నేటివరకు ఉన్న బైబిల్ అనుచరులైన క్రైస్తవులు మరియు చరిత్ర కారులు అంగీకరించిన ముఖ్యాంశాలను క్లుప్తముగా మీ తెల్పు చున్నాను.

Prof. Dr. PRASAD BABU NITTA
B.Com., M.A., (Eng.)
M.A. Ph.D., (Christian Studies)
Cell : 91821 37778



## అసలు సిఎల్ఎఫ్ ఇండియా ఎందుకు పెట్టాలనుకున్నారు..?

కాకినాడ,వర్తమానము,2023 :-సిఎల్ఎఫ్ ఇండియా అనేది సామాన్య క్రైస్తవులకు ఒక వేదిక. సిఎల్ఎఫ్ ఇండియా అని కాదు కానీ సామాన్య క్రైసతవులకు ఏదో ఒక సంస్థ సామాన్య క్రైస్తవుల పక్షాన నిలబడి వారి అవసరాల సాధనకు, వారి వాయిస్ వినిపించడానికి, దేనినైనా తెలిసికోవడానికి,నిర్ణయం తీసుకోవడానికి,తమ హక్కులను పొందడానికి,పరిస్థితుల కనుగుణంగా జాగ్రత్త పడడానికి,సరైనా సమాచారం పొందుకోవడానికి సామాన్య క్రైస్తవుడికి వేదిక ఎక్కడ ఉంది. లేదు కాబట్టే సిఎల్ఎఫ్ ఇండియా..అంతేకాదు ఉదాహరణకు.... మణిపూర్‌ను చూడండి అక్కడ క్రైస్తవులు 40 శాతం మంది ఉన్నారు. అక్కడ రెండు తెగల మధ్య నరమేధం జరుగుతుంది. ఇది ఎవరిని ఆధారం చేసుకొని ఈ నరమేధం జరుగుతుందో ప్రపంచానికి తెలుసు. బిజేపి అక్కడ అధికార పార్టీ, కేంద్రంలోను అధికార పార్టీనే ఏమి చేయ్యగలిగింది...? ఏమి చేస్తుంది....? ఆ తెగలలో బాధించబడుతున్న, సంహరించబడుతున్న,ఆకలితో అలమట్టిస్తున్న వారు ఎంతోమంది క్రైస్తవులు ఉన్నారు. వారికి ఎవరు ఆహారం పెడుతున్నారు. ఆశ్రయం ఎవరికి ఎలా దొరుకుతుంది. అక్కడి సేవకులు ,కాపరులు, సంస్థలు ఏమైపోయాయి...? అదే పరిస్థితి 4శాతం ఉన్న మన తెలుగు రాష్ట్రాలలో ఉంటే సామాన్య క్రైస్తవుని పరిస్థితి ఏమిటి...? వారికి ఎవరు సమాచారం అందిస్తారు...? ఎవరు సహాయం చేస్తారు...?ఎవరు ఎవరిని ఆశ్రయిస్తారు...? ఒక్క విషయం ఇప్పటి వరకు జరిగిన దాడులు అన్నీ చర్చిలపైన,సువార్తికుల పైన జరిగాయి. అలా జరిగితే సంఘకాపరికి ఎవరు బాసటగా నిలుస్తారు...? సంఘాన్ని ఎవరు కాపాడతారు...విశ్వాసులే కదా..? సంఘకాపరిని ఎవరు చేరదీస్తారు...? విశ్వాసులే కదా...? మరి సామాన్య క్రైస్తవునికి వేదికంటూ ఉండాలా వద్దా...? ఏదైనా ఒక సంస్థ ఆశ్రయంగా ఉండాలా వద్దా..? ఎవరు ఎవరి మీద ఆధారపడతారు..? సంఘం కష్టాలలో ఉంటే ఎవరు ఎవరి మీద ఆధారపడతారు..?ఎవరిని నమ్ముకుంటారు...?ఎవరి దగ్గర నుండి సమాచారం అందుతుంది...? ఇవన్నీ ప్రశ్నలే...కదా...? అంతా మంచిగా ఉంటే ఏది అవసరం లేదు. పరిస్థితులు ఎప్పుడు ఎక్కడ ఎలా మారిపొతాయో ఎవరికి తెలుసు...? ఎటునుంచి ఏది పొంచివుందో ఎలా చెప్పగలము...? ఆలోచించండి. సామాన్య క్రైస్తవుడికి ఒక వేదిక ఉండాలి.అందుకే ప్రతీ ఒక్కరూ ఈ విషయాలను గుర్తించి సంస్థలో సభ్యులుగా చేరండి.లైఫ్ మెంబర్‌గా సభ్యత్వం పొందండి. అనేకులను సభ్యులుగా చేర్చండి.



## సిఎల్ఎఫ్ ఇండియా ఏ రాజకీయ పార్టీలను సపోర్టు చేయదు...?

కాకినాడ,వర్తమానము,2023 :- ప్రస్తుతం ఉన్న అనేక క్రైస్తవ సంస్థలు ఏదో ఒక రాజకీయ పార్టీలకు సపోర్టు చేస్తున్నాయి. కానీ సిఎల్ఎఫ్ ఇండియా మాత్రము పూర్తిగా దేవునికి సపోర్టు చేస్తుంది. దేవునిపై ఆధారపడుతుంది. దేవుని సహాయం కోరుతుంది. ఏ రాజకీయ పార్టీలను బలపరచదు. ఏ రాజకీయ పార్టీలకు మద్దతు ఇవ్వదు. కేవలం దేవుని సువార్త పరిచర్య కోసం ప్రార్ధన గ్రూపులు ఏర్పాటు చేసి ఆత్మల రక్షణ కోసం ప్రయాసపడుతుంది. ముఖ్య విషయం సిఎల్ఎఫ్ ఇండియా ఆత్మల రక్షణ కొరకు అనేక కార్యక్రమాలు చేపట్టడం....ప్రార్ధనా గుంపులను ఏర్పాటు చేయడం,దేవుని సహాయం కొరకు ప్రార్ధించడం చేస్తుంది. ఎక్కువ ప్రార్ధనకు ప్రాముఖ్యత నిస్తుంది.

# రక్షణ వర్తమానం మాసపత్రికను ఎలా పొందాలి..?

కాకినాడ,వర్తమానము,2023 :- సిఎల్ఎఫ్ ఇండియా సభ్యత్వం తీసుకున్నవారందరికి మొదటి నెల పత్రిక ఫ్రీగా ఇవ్వబడుతుంది. ఈ పత్రిక ప్రతీ నెల కావాలనుకున్నవారు నెలకు 10 రూపాయలు ఫోన్ పే ద్వారా చెల్లించి ఆఫీసు నెంబర్కు మీరు 10రూపాయలు పంపిన లిస్ట్ వివరాలు పంపించిన వెంటనే పత్రిక మీకు అందేలా ఏర్పాటు చేస్తారు. ఆ విధంగా ప్రతీ నెల పొందుకోవచ్చు. లేదా సంవత్సర చందా 120 రూపాయలు ఒక్కసారే చెల్లిస్తే ప్రతీ నెల పత్రిక మీకు అందుతుంది. పత్రిక ద్వారా తెలుగు రాష్ట్రాలలో జరుగుతున్న సమాచారంతోపాటు దైవికమైన వాక్య విశేషాలు చదివి దేవునిలో బలపడే విధంగా పత్రిక ముద్రించడం జరుగుతుంది. సిఎల్ఎఫ్ ఇండియాలో చేరిన ఫ్యామిలి సభ్యుల విశేషాలు ఎప్పటికప్పడు పత్రిక ద్వారా మీకు తెలియజేయబడతాయి. అంతేకాకుండా హ్యూమన్ రైట్స్ ప్రతీ ఒక్కరిలో అవగాహన కోసం ప్రత్యేక శీర్షికలు, ప్రపంచ వార్తలు,ఇశ్రాయేలు దేశ విశేషాలతో పత్రిక మిమ్ములను ఆలరిస్తుంది.

## అబ్రాహాము దేవుడు – ఇస్సాకు దేవుడు – యాకోబు దేవుడు అని ఎందుకు దేవుడు అన్నారు...?

వర్తమానము,ఆగస్టు,2023:– సామాన్యంగా తెలుసుకోవల్సిన అంశాన్ని మనం పరిశీలిద్దాం. దేవుడు తన ఉనికి తెలియజేయాలకున్నప్పుడు ఆయన ఎవరో తన్ను తాను పరిచయం చేసుకునే సందర్భంలో దేవుడు ఈ పదాలను వాడారు. నేను అబ్రహాము దేవుడను, ఇస్సాకు దేవుడను, యాకోబు దేవుడను అని పరిచయం చేసుకునేవారు. దీనిపై బైబిల్ను మనం పరిశీలన చదివితే మనకు అర్ధం అవుతుంది. ఏమిటంటే అబ్రాహాము గుర్చి ముందు మనం తెలుసుకోవాలి. తండ్రియైన అబ్రాహాము ఆయన మన పితరులకు తండ్రి అంతేకాకుండా విశ్వాసులకు తండ్రి అంతేకాకుండా ఆయన యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించిన ప్రతీ ఒక్కరికీ ఆత్మీయ తండ్రిగా అబ్రాహాము మనకు సుపరిచితమే. అయితే తండ్రియైన అబ్రాహామును దేవుడు ఎన్నుకుని ఏర్పాటుచేసుకుని పరిశీలించి, పరీక్షించి అప్పుడు ఆయనను మనకు మన విశ్వాసానికి తండ్రిగా ప్రకటించి,ఆయన దేవునిగా తన్ను తాను పరిచయం చేసుకున్న సందర్భంలో ప్రకటించారు. అయితే తండ్రియైన అబ్రాహాము పెండ్లి భార్య ఎవరు...? శారా., శారాకు పిల్లలు కలగనందున శారా తొందరపడినదై అబ్రాహామునకు తన ఉపపత్నియైన హాగరు భార్యగా ఇచ్చింది. అబ్రాహాము ప్రార్ధనను బట్టి దేవుడు కూడా తన కుమార్డుని ఆశీర్వదిస్తానని ప్రమాణం చేశారు. ఇక్కడ వరకు అందరికి తెలుసు అయితే తండ్రియైన అబ్రాహాము భార్య అయిన శారా చనిపోయిన తరువాత తండ్రియైన అబ్రాహాము కెతూర అనే ఒక స్త్రీని అనగా మూడో వివాహం చేసుకున్నారు. (అదికాండం25:1నుండి) అప్పటికే తండ్రియైన అబ్రాహాముకు ఇద్దరు కుమారులు మరియు కెతూరా ద్వారా 6గురు కుమారులు కనియున్నారు. ఇప్పుడు గమనించండి..దేవుడు వాగ్దానము ద్వారా పుట్టినవాడు వాగ్దాన పుత్రుడు ఎవరు...? సోంత భార్య అయిన శారాకు పుట్టిన ఇస్సాకు మాత్రమే. ఆయనే వాగ్దాన పుత్రుడు. మిగిలి 7గురు వాగ్దాన పుత్రులు కారు. అంతేకాకుండా వారు ఇస్సాకు వలే తండ్రిని అనుసరించి నడిచివారు కారు. దేవుని మీద ఆధారపడినవారు కారు. అంతేకాకుండా దేవుడు ఏర్పరచుకున్నవారు కారు. కాబట్టి దేవుడు నేను అబ్రాహాము దేవుడను. మరియు ఆయన కుమారుడైన ఇస్సాకు కుమారుడను అని తన్ను తాను పరిచయం చేసకున్నారు. అలానే తండ్రియైన ఇస్సాకుకు ఇద్దరు కుమారులు 1.ఏశావు,2.యాకోబు. వీళ్ళిద్దరిలో దేవుడు నేరుగా ప్రకటించారు యాకోబును ప్రేమించినట్లు మనం బైబిల్ ద్వారా చూడగలము. అలాగే తండ్రియైన యాకోబు కూడా తండ్రి దేవుడైన యెహోవాను అనుసరించి నడుచుకున్నవాడు.కాబట్టి దేవుడు అబ్రాహాము దేవుడను,తర్వాత ఇస్సాకు దేవుడను,యాకోబు దేవుడను అని తన్ను తాను తప్పని పరిస్థితులలో పరిచయం చేసుకున్నట్లు మనం అర్ధం చేసుకోవచ్చు. అలా దేవుడు పరిచయం చేసుకోకపోతే తండ్రియైన అబ్రాహాముకు పుట్టిన కుమారులు అనుసరించిన దేవతలను ఈ రోజు మనం అనుసరించి దేవుడు ఎవరు అనేది తెలియక అన్యులవలె మనము కూడా విగ్రహారాధన చేసేవాళ్ళము. అలా కాకుండా ఉ ండేందుకు దేవుడు మనకు తన ఉనికిని,ప్రత్యక్షతను, చాలా స్పష్టంగా తెలియపరుస్తూ నేను అబ్రాహాము,ఇస్సాకు,యాకోబు దేవుడను అని పరిచయం చేసుకున్నారు.

తాళ్ళూరి ప్రసన్నకుమార్

# అట్రాసిటీ యాక్ట్ అంటే ఏమిటి

**కాకినాడ,హ్యూమన్ రైట్స్,జూలై :** ఎస్.సి., ఎస్.స్టి అట్రాసిటి యాక్ట్ 2018 ద్వారా ఏవిధముగా కేసు నమోదు చేయ్యవచ్చు...?ఈ యాక్ట్ అణగారిన(తక్కువ కులాల) ప్రజలకు ఏవిధంగా ఉపయోగపడుతుంది...?ఈ యాక్ట్ ద్వారా అణగారిన(తక్కువ కులాల) ప్రజలు తమ హక్కుల ద్వారా తమ్మును తాము కాపాడుకుంటూ తమ మనుగడ సాగించడానికి తమ హక్కులను పొందుకొవడానికి ఉపయోగపడే యాక్ట్ ఈ అట్రాసిటి యాక్ట్ 2018. ఈ ఎస్.సి.,ఎస్.స్టిలను "కులం"పేరుతోనే తిట్టాలని లేదు. మాటలతో,చూపులతో వేధించినా,ఫోన్లలో దూషించినా, మీ తిండి, సంస్కృతి,మతంపై ఆంక్షలు విధించినా ప్రత్యక్షంగా,పరోక్షంగా వివక్ష,సోషల్ మీడియాలో కించపరిచనా, ద్రోహం,కుట్ర చేసినా ఈ చట్టం ద్వారా అట్టివారు శిక్షార్హులు

**ఎస్.సి., ఎస్.స్టి అట్రాసిటి యాక్ట్ 2018 ప్రకారం:-**

1. ఎస్.సి, ఎస్.స్టి అట్రాసిటి ఫిర్యాదు అందిన వెంటనే ఎలాంటి ప్రాధమిక దర్యాప్తు లేకుండానే ఎఫ్.ఐ.ఆర్.నమోదు చేయవచ్చు.
2. పై అధికారుల అనుమతితో నిమిత్తము లేకుండానే అరెస్ట్ చెయ్యోచ్చు
3. సెక్షన్438సి.ఆర్.పి.సి. క్రింద నిందితులు బెయిల్ పొందే అవకాశం ఉండదు.

**ఎస్.సి., ఎస్.స్టి అట్రాసిటి యాక్ట్ 2018ప్రకారం శిక్షలు:-**

**1.** **నేరం** బహిరంగ ప్రదేశాల్లో కులం పేరుతో పిలవడం,ఇంటి ముందు చెత్త వేసినా,ఉమ్మినా ఈ కేసు పెట్టవచ్చు

**శిక్ష:-** 6నెలలు నుంచి 5 సంవత్సరాలు వరకు జైలు శిక్ష. **జరిమానా:-** 1,00,000రూ॥

**2.** **నేరం:-** హత్య,

**శిక్ష:-**మరణశిక్ష లేక యావజ్జీవ కారాగారశిక్ష. **జరిమానా :-**8,25,000రూ॥

**3.** **నేరం:-** బలంగా గాయపర్చడం,

శిక్ష :- 5నుంచి 7 సంవత్సరం వరకు జైలు శిక్షా (నాన్బెయిలబుల్)

**జరిమానా:-** 25,000రూ॥

**4.** **నేరం:-** బెదిరింపులు,

**శిక్షా :-** 7సంవత్సరాలు, జైలు శిక్ష మరియు

**జరిమానా:-** 1,00,000రూ॥

కాబట్టి తక్కువ కులమని, తక్కువ వాళ్లని చిన్న చూపు చూడకుండా మానవత్వముతో అందరూ ఒక్కటే, అందరిలో ప్రవహించే రక్తం ఒక్కటే అని గుర్తించి ప్రతి ఒక్కరిని గౌరవిద్దాం. వారి హక్కులను కాపాడుదాం..

క్రిస్టియన్ లీడర్స్ ఫోరం ఇండియా
సామాన్య క్రైస్తవుల వేదిక
కాపరులకు, నాయకులకు ఫెలోషిప్లు, సంస్థలు ఉన్నాయి...
సామాన్య క్రైస్తవులమైన మాకు ఒక సంస్థ,
ఒక వేదిక ఉంటే బాగుండును అని అనుకుంటున్నారా?
మీ కోసమే నూతనంగా ప్రారంభించబడిన సంస్థ
C.L.F. INDIA
వెంటనే సభ్యులుగా చేరండి..
మీ గొంతు వినిపించడానికి... మీ హక్కులు పొందుకోవడానికి
ఆత్మీయంగా బలపడడానికి... వెంటనే సంప్రదించండి....
www.clfindia.in
contact
95055 54666, 88866 42222
Email : CLFINDIA@gmail.com.

# మీ హక్కులు నెరవేరడం లేదా..? ఐతే ఇలా చేయండి..?

**ప్రభుత్వ అధికారులు సక్రమంగా పౌరుల అవసరాలు తీర్చకపోతే అందుకు తగ్గ చర్యలు పౌరులే తీసుకోవచ్చు.**

**ఒక్కసారి ఇది చూడండి :** ఈ మధ్య కొంత మంది మేము పలానా సర్టిఫికెట్ కోరుతూ రెవిన్యూ ఆఫీసర్‌కి ఫిర్యాదు చేసాం. పలానా డిపార్ట్మెంట్‌కి ఫిర్యాదు చేసాం కానీ పట్టించుకోవడం లేదు అని చెబుతున్నారు. అందుకే మీ అందరికి ఒక ముఖ్యమైన చట్టం కోసం చెబుదామనుకుంటున్నాము.

**పౌర సేవా హక్కు పత్రం అనే చట్టం మనకు ఒకటి ఉంది.** ఇది చాలా చాలా విలువైనది.ఉదాహరణకు మన వీధిలో లైట్ వెలగడం లేదు. అప్పుడు మనం ఏం చేస్తాం అధికారులకు చెబుతాం. వారు వినకపోతే కౌన్సిలర్‌కో చైర్మన్‌కో చెబుతాం. ఆయనా పట్టించుకోకపోతే ఎమ్మెల్యేకో, కలెక్టర్ కో, మంత్రి కో చెప్పుకుంటాం. మరి వాళ్ళు కూడా పట్టించుకోకపోతే? అప్పుడు ఏమి చేయాలి...? మన ఖర్మ ఇంతే అని సరిపెట్టుకోవాలా? అలాగే కొన్ని సమస్యలు చిన్నవిగా ఉంటాయి. ఇబ్బంది మాత్రం ఎక్కువగానే ఉంటుంది. ఎవరూ పట్టించుకోకపోతే ఏ కలెక్టర్ దృష్టికో తీసుకువేళదాం అనిపిస్తుంది. మరలా అంతలోనే ఇంత చిన్న విషయం కలెక్టర్ వరకు తీసుకువెళ్లాలా అనిపిస్తుంది. అలాంటప్పుడు ఏమి చేయాలో అర్థం కాదు....! వీటన్నింటికి ఒక పరిష్కారం ఉంది. అదే పౌర సేవా హక్కు పత్రం. ఈ చట్టాన్ని మనం వినియోగించుకోవాలంటే మనమంతా ఒక ముఖ్యమైన విషయాన్ని అలవాటుగా చేసుకోవాలి. మనం నోటి మాటగా ఫిర్యాదు చేయడం మానుకోవాలి. కాగితంపై సమస్యను రాసి దాన్ని అధికారులకు ఇచ్చేటప్పుడు స్వీకృతి రసీదు తీసుకోవాలి. జిల్లా ఆఫీస్ మ్యానువల్ పేరా26 (ఏ) ప్రకారం ఏ ప్రభుత్వ ఉద్యోగికి అయినా మనం పిర్యాదు చేసినప్పుడు మనం కోరితే వారు తప్పనిసరిగా స్వీకృతి రసీదు ఇవ్వాలి. పోలీస్ వారైనా సరే ఇవ్వవలసి ఉంటుంది. అంటే మనం పిర్యాదు రాసిన తరువాత దాన్ని ఒక జిరాక్స్ తీసి అసలు కాగితాన్ని అధికారులకు ఇచ్చి జిరాక్స్ పేపర్‌పై ఐ రిసీవ్డ్ దిస్ కాపీ అని వారితో రాయించుకుని అధికారి/గుమస్తా ఎవరైతే వారితో సంతకం పెట్టించుకుని వారి హోదా వివరంగా రాసి రౌండ్ స్టాంప్ వేసి ఇవ్వమని అడగాలి. ఇప్పుడు మీరు అధికారికంగా ఒక పిర్యాదు చేసినట్లు లెక్క. నోటి మాటగా చెప్పినా లేదా కాగితంపై రాసి రిసీవ్డ్ కాపీ తీసుకోకపోయినా మీరు పిర్యాదు చేయనట్టే లెక్క. అంటే ఇప్పుడు మీరు ఒక కాగితం పై లైట్ వెలగడం లేదని పిర్యాదు రాసి అది మున్సిపల్ కమీషనర్‌కో, డిస్పచ్ క్లర్క్‌కో ఇచ్చారు. ఆయన మీకు రిసీవ్డ్ కాపీ రాసి ఇచ్చారు. ఆ తరువాత 5 నెలలు గడిచాయి. అయినా కానీ ఆ లైట్ వెలగలేదు. ఇప్పుడు మీరు ప్రభుత్వం నుండి మీకు వ్యక్తి గతంగా 7400రూ॥. వసూలు చేసుకునే హక్కు ఉంటుంది. ఎందుకంటే లైట్ నిబంధనలు ప్రకారం2 రోజుల్లో వేయాలి. అలా వేయకపోతే రోజుకు ఆలస్యానికి గాను అపరాధ రుసుముగా 50 రూపాయలు చెల్లించాలి. మొదటి నెల వారికి ఇచ్చిన 2 రోజుల గడువు తీసివేస్తే మిగతా 28 రోజులకు 1400రూ. మీకు చెల్లించాలి. అలాగే మిగతా నెలలు నెలకు 1500రూ. అపరాధ రుసుమును అంటే 6000 రుపాయిలు ఇవ్వాలి. వెరసి మొత్తం 7400 రూపాయలను సదరు ఆలస్యానికి ఎవరు కారకులతే వారు ఈ మొత్తాన్ని దరఖాస్తు చేసిన వ్యక్తికి ఇవ్వాలి. ఈ మొత్తాన్ని ప్రభుత్వం అతని జీతం నుండి కట్ చేసుకుంటుంది. ఇలా పది రోజులు ఆలస్యం చేస్తే 500 ఇవ్వాలి. ఎన్ని రోజులు అయితే అన్ని 50లు ఇవ్వాలి. ఈ చట్టాన్ని ఒక్కసారి అమలు చేసి చూడండి. ఆ తరువాత మీకు ఎవరి సహాయం ఆక్కరలేకుండా చేసిన వెంటనే సమస్యలు పరిష్కరమవుతాయి. ఇది పోలీస్ రెవిన్యూ, మున్సిపాల్, గ్రామ పంచాయతీ, ఇలా అన్ని డిపార్ట్మెంట్‌లకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోను వారు పేర్కొనే సిటిజన్ చార్టర్‌లో ఉన్న అన్ని అంశాలకు ఈ చట్టం వర్తిస్తుంది.

## సి.ఎల్.ఎఫ్.ఇండియాకు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సహకారం : బిషప్ జార్జ్ పాపాఫ్



కాకినాడ,వర్తమానము,2023 :-నూతనంగా ప్రారంభం కానున్న సిఎల్ఎఫ్ ఇండియా సంస్థకు మా సంస్థ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సపోర్టు చేస్తుందని క్రిస్టియన్ మైనార్టీ ఎ.పి.స్టేట్ వర్కింగ్ కమిటీ ఛైర్మన్ బిషప్ జార్జ్ పాపాఫ్ తెలిపారు. ఈ సందర్భంగా జార్జ్ పాపాఫ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే లేని విధంగా సామాన్య క్రైస్తవులకు ఒక వేదిక ఉండాలని ఈ సంస్థను ఫౌండర్ ఛైర్మన్ బ్రదర్ తాళ్ళూరి ప్రసన్నకుమార్ ఏర్పాటు చేశారు. ఇది ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు ప్రపంచంలో ఇటువంటి సంస్థ క్రైస్తవుల కోసం ఏర్పాటు చేయబడలేదని ప్రపంచంలో అనేక దేశాలు తిరిగాను ఎక్కడ ఇలాంటి సంస్థలు నాకు కనబడలేదని అన్నారు. క్రైస్తవులకు ఇటువంటి సంస్థలు ఉండాలి ఎందుకంటే వారి వాయిస్ వినిపించడానికి,హక్కులు సాధించుకోవడానికి,సువార్త వినడానికి,సమాజికంగా ఎదగడానికి,నిర్భయంగా జీవించడానికి,పోరాడడానికి క్రైస్తవులకు ఒక వేదిక ఉండాలి. ఈ సిఎల్ఎఫ్ ఇండియాకు హ్యూమన్ రైట్స్ స్టేట్ ఛైర్మన్‌గా ఈ సంస్థ సభ్యులకు మా సంస్థ తరుపున పూర్తి సహాయ,సహకారాలు మరియు లీగల్ సపోర్టు అందిస్తామన్నారు.

# ఇది నా ప్రశ్న...?

తెలుగు రాష్ట్రాలలో కాపరుల కొరకు అనేక సంస్థలు, అసోసియేషన్‌లు,ఫెలోషిప్‌లు ఉన్నాయి. ఇవన్నీ సేవకుల వెల్ఫేర్ కోసం ప్రతీ దైవజనుడు ఏదో ఒక సంస్థలో సభ్యత్వం కలిగి ఉంటారు. కానీ సామాన్య క్రైస్తవుడికి మాత్రం ఏ అసోసియేషన్స్,సంస్థలు లేవు. రాబోయే రోజులు క్రైస్తవులపై అనేక రకాల దాడులు జరిగే పరిస్థితులు ఎక్కువగా ఉన్నాయి. మరి సామాన్య క్రైస్తవుల హక్కులు మరియు వారి పరిరక్షణ,వెల్ఫేర్ ఎవరు చూస్తారు..? ఎవరు సపోర్టు చేస్తారు...? సేవకులకు ఫెలోషిప్‌లు సహకారంగా ఉంటాయి. సామాన్య క్రైస్తవుడికి ఎవరు సహకారంగా ఉంటారు..? సహకారం అందించడానికి ఏ సంస్థలు ఉన్నాయి....? ఈ విషయాలను పరిశీలించి సిఎల్ఎఫ్ ఇండియా అనే సంస్థను తాళ్లూరి ప్రసన్నకుమార్ స్థాపించి ఈ సంస్థ ద్వారా క్రైస్తవ సమాజానికి వారి వెల్ఫేర్‌కి ఉపయోగపడే విధంగా ఏర్పాటుచేశారు. ఈ సంస్థ ఆగస్టు 12న ప్రారంభిస్తున్నారు. నిజానికి ఈ నిర్ణయం చాలా కఠినమైనదైనప్పటికి దేవుని కృపతో మనమందరం దీనిని ముందుకు తీసుకుని వెళ్ళవచ్చు. అయితే ఎన్నో దుష్టశక్తులు ముందుకు వెళ్ళకుండా అడ్డుపడవచ్చు. తప్పుడు ప్రచారాలు చేయవచ్చు. మీరు సభ్యులుగా జాయిన్ అవ్వకుండా మీ ముందు కాళ్ళకు బంధం వేయవచ్చు. మేము దీనిని ప్రార్థనాపూర్వకంగా ప్రారంభించాము. ప్రార్థన ద్వారా నడిపిస్తాము. ధైర్యంగా అడ్డులు ఆటంకాలను ఎదిరించి మనకు కొరకు ఏర్పాటుచేసుకున్న ఈ సంస్థల్లో సభ్యులుగా చేరండి అందరం కలిసి ఘన కార్యాలను పూనుకుందాం.. దేవుని సేవలో గొప్ప పాత్రలుగా వాడబడదాం..!

## నాకేంటి....?

| | |
|---|---|
| సమర్పణరావు | అన్న ఇది విన్నావా క్రైస్తవులకు కూడా వెల్ఫేర్ చూడడానికి CLF INDIA అనే సంస్థ స్థాపించారు. మనమంతా ఆ సంస్థలో జాయిన్ అవుదాం. |
| సోమరాజు | అందులో జాయిన్ అయితే ఏంటి? ఉపయోగాలు నాకేంటి...? |
| సమర్పణరావు | 10 వేల కట్టున్న... 9,500 నీకు ఖర్చు పెడతారు |
| సోమరాజు | అట్టానా? |
| సమర్పణరావు | మరేంటన్న నీలాంటి, నాలాంటి సామాన్య క్రైస్తవులకు ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా సంస్థ CLF INDIA వారు మన బాగోగులు చూడడానికి మనమంతా బాగుండాలని ప్రయత్నం చేస్తుండే నాకేంటి? ఏమి ఇస్తారు? లాభం ఏమిటి అంటున్నావు. |
| సోమరాజు | అంతేనంటావా... సరే అన్న నేను జాయిన్ అవుతాను. నిజమే సామాన్య క్రైస్తవులకు ఒక యూనియన్, ఫెలోషిప్‌లా మనకు వేదికగా ఉంటుంది. మన ప్రతి అవసరాలకు ఈ సంస్థ ఉపయోగపడుతుంది. |
| సమర్పణరావు | అన్ని తెలిసి ఎదురు ప్రశ్నలు ఎందుకు, సంస్థ పెడుతున్నారంటే ఏదో చేయాలి. ఆశతో దేవుని భయంతోనే మన క్షేమం కోసమే చేస్తారు. |
| సోమరాజు | సారీ అన్న ఇక నుండి యక్ష ప్రశ్నలు వేయను. |

## అక్క నీకు ఈ విషయం తెలుసా? సంస్థలో జాయిన్ అవ్వాలంటే...

| | |
|---|---|
| సునంద | అక్క సామాన్య క్రైస్తవులమైన మన కొరకు CLF INDIA అనే యూనియన్ లాంటి సంస్థ పెట్టారు. |
| శారమ్మ | అవునా? అందులో జాయిన్ అవ్వాలంటే ఏమి చేయాలి? వాళ్ళు మనకు ఏ విధంగా సహాయం చేస్తారు. |
| సునంద | ఆ సంస్థలో జాయిన్ అయితే ఇన్సూరెన్స్ ఇస్తారు, 30 రకాల బెనిఫిట్స్ కల్పిస్తారు. చాలా ఉపయోగాలు ఉన్నాయి. జాయిన్ అయితే తెలుస్తాయి. |
| శారమ్మ | ఎంత కట్టి జాయిన్ అవ్వాలి? |
| సునంద | మనిషికి 300/- సభ్యత్వం - జీవిత సభ్యత్వం 500/-<br>సంవత్సరానికి 150/- రూ. (తెల్ల రేషన్ కార్డు ఉంటే)<br>తెల్లరేషన్ కార్డు లేకపోతే మనిషికి 400/- సభ్యత్వం<br>జీవిత సభ్యత్వం రూ. 700/- లు.<br>సంవత్సరానికి 200/- రూ.లు<br>చిన్న పిల్లలకు 18 సం.లోపు 200 జీవిత సభ్యత్వం<br>(రేషన్ కార్డు ఉంటే ) లేదా చిన్న పిల్లలకు 250/- రూ. జీవిత సభ్యత్వం<br>అందరికీ సభ్యత్వంతో పాటు ఇన్సూరెన్ పాలసీ, ఐ.డి. కార్డు అందజేయబడును. |

# త్రివర్ణ పతాకం అధికారిక ఆమోదం

కాకినాడ,వర్తమానం,:-:గాంధీజీ అభిప్రాయాన్ననుసరించి విజయవాడలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశాల సమయంలో ఆంధ్రుడు పింగళి వెంకయ్య ఒక పతాకాన్ని రూపొందించి ఆయనకు సమర్పించారు. ఆ జెండాలో ఎరుపు,ఆకుపచ్చా, చరఖా ఉన్నాయి. గాంధీజీ సూచనల ననుసరించి తెలుపు రంగును చేర్చి,నాటి నుంచి కాంగ్రెస్ సమావేశాల్లో జెండాను ఎగురవేసే వారు. 22-7-1947న రాజ్యాంగ సభ స్వతంత్ర భారత జాతీయ పతాకగా త్రివర్ణ పతాకాన్ని ఆమోదించింది. తీర్మానంలో పతాకాన్ని గురించి ఈ క్రింది అంశాలు పేర్కొనబడినాయి. జాతీయ పతాకంలో తెలుపు, కాషాయం,ఆకుపచ్చ సమాన నిష్పత్తిలో ఉండాలి. తెలుపు రంగు మధ్యలో చరఖాను సూచించే విధంగా నీలిరంగులో ధర్మ చక్రముండాలి. ఈ చక్రంలో 22 ఆకులు(స్పోక్సు)ఉంటాయి.సారనాథ్‌లో గల చక్రం మాదిరి చక్రాన్ని తెలుపురంగు భాగంగా చిత్రించాలి. తెలుపు రంగు వెడల్పును బట్టి ధర్మచక్రం ఉండాలి. వెడల్పు,పొడవు 3:2నిష్పత్తిలో ఉండాలి.

పింగళి వెంకయ్య జయంతి:- (2-7-1878, 4-7-1963)స్వస్థలం కృష్ణాజిల్లా భట్ల పెనుమర్రు,బొంబాయిలో సైనికుడిగా తర్ఫీదు పొందిన ఆఫ్రికా వెళ్ళారు. బోయరు యుద్ధంలో పాల్గొని తిరగి వస్తూ అరేబియా,ఆఫ్ఘనిస్తాన్‌లు పర్యటించారు. 1911-1919 మధ్య బందరు జాతీయ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేశారు. మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో భూగర్భ శాస్త్ర పరిశోధనలు చేసి డిప్లొమో పొందారు.1924నుండి 1944 వరకు నెల్లూరు ఉండి మైకా గురించి పరిశోదనలు చేశారు.బొగ్గు వజ్రంగా మారే విధానాన్ని గూర్చి ' తల్లిరాయి'అనే పుస్తకం రాశారు.1916లో 'భారతదేశమునకు ఒక జాతీయ పతాకము' అనే గ్రంధాన్ని రచించారు. ఈ గ్రంథంలో సుమారు 30 రకాల పతాకాలను ప్రదర్శించారు. 1921లో బెజవాడలో అఖిల భారత కాంగ్రెసు మహాసభలు జరిగినప్పుడు గాంధీజీ ఆదేశానుసారం త్రివర్ణ పతాకాన్ని రూపొందించారు. గాంధీ సూచన మేరకు దానిపై రాట్నం గుర్తును చేర్చారు. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ సూచన మేరకు రాట్నం స్థానంలో అశోకచక్రం చేర్చబడింది. 13-4-1921నాటి 'యంగ్ ఇండియా'పత్రికలో గాంధీజీ పింగళి వెంకయ్యాగారిని ప్రత్యేకంగా ప్రశంసించారు.

## అనుభవం నేర్పిన పాఠాలు

1. చాలా పుస్తకములు సమాచారము ఇచ్చును గాని ఒక్కటి మాత్రము పరివర్తనము కలించును అదే బైబిల్.
2. చూడకుండా ఏదీ తాగద్దు. చదవనిదే దేనిమీదా సంతకం పెట్టొద్దు.
3. అంతరాత్మ ముందుగా మనల్ని ఓ స్నేహితుడిలాగా హెచ్చరిస్తుంది. ఆపైన ఓ జడ్జిలాగా శిక్షిస్తుంది.
4. వస్తువుల కోసం చేసేవే అయినా, ఆ ప్రార్థనల్ని చిత్తశుద్ధితో చేస్తున్నంతవరకూ ఓ దేవుడా! నువ్వు నాకు ఇది ఇస్తే, నేను నీకు అది ఇస్తా! అని బేరాలాడతాం. మనస్సు పెట్టి ఒక్కసారి ఆలోచించండి ! సృష్టి అంతా ఆయనదే అయినప్పుడు ఆయన వస్తువుల్ని ఆయనకే ఎలా ఇవ్వగలం? నీలో ఆయనకు ఇష్టమైనది ప్రేమ. స్వచ్ఛమైన ప్రేమతో ఆయనను ప్రేమిస్తే ఆయన సంతోషపడి మనకు ఏది కావాలో మనం అడగకపోయినా సరే ఇస్తారు.

**రిపోర్టర్స్ కావలెను: మీరున్న ప్రాంతంలో, మీరున్న చోట, మీ ఏరియాలో, మీ చర్చిలో ఈ పత్రికను అందరికి అందించుటకు న్యూస్ కరస్పాండెంట్స్, ఎడ్వర్‌టైజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించాల్సిన**

**సెల్ : 8886642222, 9505554666**

**ఈ పత్రిక కావలసినవారు సంప్రదించండి.**

## గమనిక

**CLF India అనే సంస్థ ఆగస్టు 12వ తేదీన ప్రారంభం కానుంది. యేసుక్రీస్తును నమ్మి బాప్తిస్మము పొందిన ప్రతి ఒక్క విశ్వాసి ఈ సంస్థలో జాయిన్ కావాలని కోరుతున్నాము.**

**సంప్రదించవలసిన సెల్ :**

**95055 54666, 88866 42222**

**Website : www.clfindia.in**

# బైబిల్ ద్వారా బయలుపడిన ఆరోగ్య సూత్రాలు

ఇటీవల కాలంలో మెడికల్ సైన్స్ ద్వారా ప్రపంచానికి వెల్లడి చేయబడుతున్న ఎన్నో ఆరోగ్య సూత్రాలు వేల సంవత్సరాల క్రితమే జీవ గ్రంథంలో లిఖించబడ్డాయి.బైబిల్ - సైన్స్ చరిత్ర ఆధారాలతో సత్యాన్ని గ్రహించండి.

**రక్తము జీవానికి ఆరోగ్యానికి ఆధారం (లేవీ 17:11,14)**:-22సంవత్సరాల వరకు రోగులు రక్తలేమి కారణంగా మరణించేవారు. వీరిలో ప్రఖ్యాత అమెరికా అధినేత జార్జ్ వాషింగ్‌టన్ కూడా ఒకరు కావడం విచారకరం. జీవ కణానికి పోషక విలువలతో కూడిన ఆరోగ్యవంతమైన రక్తం అవసరమని సైన్స్ ఈనాడు ఉద్ఘాటిస్తుంది. అయితే ఏనాడో రక్తం యొక్క ప్రాముఖ్యతను బైబిల్ నొక్కివక్కాణించింది.

**లైంగిక అపచారాలు ఆరోగ్యానికి అనర్థం(1కొరింథి6:18,రోమా1:27)**:-లైంగిక అపచారాలు - స్వలింగ సంపర్కాలు ఆరోగ్యానికి తెచ్చేను అనర్థాలు అంటుంది బైబిల్. ఎయిడ్స్ మహమ్మారి వెంటాడుతున్న ఈ రోజుల్లో అందుకు ఏ మాత్ర(మెడిసిన్)మా దగ్గరలేదు అంటూ సైన్స్ చేతులెత్తేసిన ప్రస్తుత తరుణంలో వందల యేండ్ల నాడు లిఖించబడిన ఈ వనచాల ప్రాముఖ్యతను ఇప్పుడు మనం గ్రహించగల్గుతున్నాం.

**సృష్టిలో చెట్ల ఆకులను ఔషధాలుగా దేవుడు మనకిచ్చాడు (యెహెజ్కేలు 47:12,ప్రకటన22:2)**:-వందల ఏండ్ల నాడే మన పూర్వీకులు ఆకుల్లో గల ఔషదాల విలువలను గుర్తించారు. తిరిగి సైన్స్ కూడా ఈనాడు అద సరళిని అనుసరిస్తూ వృక్ష సంపదలోని అనితర సాధ్యమైన స్వస్థతా విలువలతో కూడిన ఔషధాలను తయారుచేస్తుంది. ఆనాటి జీవవాక్యం ఈనాడు ఎన్నో వందల రోగాలను రూపుమాపుతూ - జీవాన్ని అనుగ్రహించడానికి ఇలా పరోక్షంగా సహాయపడుతుంది.

**రెక్కలు,పొలుసులు లేని సముద్ర జీవాలను తినకూడదు (లేవీ11:9,12)**:-రెక్కలు,పొలుసులు కానరాని సముద్ర జీవాలు విషాన్ని,భయంకర రోగాల్ని బదిలీ చేసే అంత మధ్యవర్తులు.అందుకే రెక్కలు,పొలుసులు లేని సముద్ర సూక్ష్మజీవాలు,కీటకాలు ఆరోగ్యానికి అనర్థాలు వాటిని వినియోగించవద్దు అని సముద్ర సూక్ష్మ జీవాలు, కీటకాలు ఆరోగ్యానికి అనర్థాలు వాటిని వినియోగించవద్దు అని సైన్స్ ఉద్ఘాటిస్తుంది. ఎప్పుడో వేల సంవత్సరాల క్రితం బైబిల్ వుటంకించిన ఈ సత్యాన్ని ఈనాడు సైన్స్ అడుగులకు మడుగులొత్తుతుంది.

**మనుష్యాహారాన్ని భుజించే గ్రద్ధలాంటి పక్షి యొక్క మాంసాన్ని తినడం ఆనారోగ్యానికి సంకేతం(లేవీ11:13,19)**:- శాస్త్రవేత్తలు ఈనాడు గ్రద్ధవంటి పక్షులను తింటే ఆ మాంసంలోని రకరకాల వ్యాధులు తిన్నవాడికి సంక్రమించటం ఖాయం అని తెల్చిచెప్పారు.

**పంది మాంసాన్ని తినకూడదు (ద్వితి14:8)**:- పంది మాంసం తినే వారికి ట్రిచినోసిస్ అనే ఇన్‌ఫెక్షన్ సోకి ఆరోగ్యం క్షీణిస్తుంది. అని సైన్స్ చెప్తుంది. సరే ఇక్కడో విషయం గమనించండి. పంది మాంసాన్ని క్షేమకరమైన రీతిలో ఎలా వండవచ్చో మనుష్యులు కనుగొన్న 3వేల సంవత్సరాలకు పూర్వమే బైబిల్ పంది మాంసాన్ని వినియోగించవద్దని కరాఖండిగా ఆదేశించింది.

**సున్నతి వాడుకను 8వ రోజు జరిగించాలి (అది17:12,లేవీ12:3,లూకా1:59)**:-అంటూ రోగాల్లోని అపశృతిని సైన్స్ చెప్పక వందల సంవత్సరాలకు పూర్వమే దేవుడు బైబిల్‌లో అలాంటి రోగాలు సంక్రమించిన వారిని వేరుగా,ఇశ్రాయేలీయులకు దూరంగా వారికి వ్యాధి నయమయ్యే దాకా మరో చోట ఉండాలని ఆదేశించాడు.

ఆనందం ఆరోగ్యానిస్తుంది (సామెతలు17:22):-రాజైన సాలోమోను 3వేల సంవత్సరాల క్రితం దైవ ప్రేరేపణతో వ్రాసిన మాటలకు మెడిసిన్ తన సంపూర్ణ మద్దతును పలుకుతుంది. నవ్వు మనిషి శరీరంలోని కొన్ని ఒత్తిడి తెచ్చే హార్మోనుల సాంద్రతను తగ్గించి దానివల్ల ఇమ్యూన్ వ్యవస్థకు తూకాన్ని సరిచేస్తుంది. దీని వల్ల వ్యాధితో పోరాడుతన్న శరీరానికి బలాన్నిచ్చి ఆ వ్యాధిపై విజయం సాధించడానికి తోడ్పడుతుంది.

**కొవ్వు తినకూడదు. అది నిషిద్ధం(లేవీ7:23)**:-గత కొన్నేండ్ల క్రితమే కొవ్వుతో కూడుకున్న ధమనులు,మొదలైన పదార్ధాలు గుండె జబ్బులకు మంచి దోహదకారులని వైద్య ప్రపంచం ధృవీకరించింది.

**రక్తం తినకూడదు (లేవీ17:12)**:- అనాగరికత ప్రబలిన పూర్వ రోజుల్లో పండుగల్లో పచ్చిరక్తం త్రాగడమనేది వాడుక. ఐతే సృష్టికర్తయైన యెహోవా తండ్రి, రక్తం తినరాదని కరాఖండిగా తన ప్రజలను ఆజ్ఞాపించారు. (ఆది9:4,లేవీ3:17,అ.కా15:20,21:25) ఇప్పుడు వైద్యులు కూడా వచ్చి రక్తాన్ని తాగడం - ఆహార పదార్ధంగా ఉపయోగించటం ఆరోగ్యానికి హనికరమని ఉద్ఘాటిస్తున్నారు.

**డాక్టర్ జోసఫ్ బీరా**



Book - Post

Stamp

If undeliverd Please return to:Editor Rakshana Varthamanam, Perrajupeta,Kakinada-3

TO,

..........................................................

..........................................................

..........................................................

Editor,Printer, Published and Owned by T.Padmapriya, Printed and published at Times Publications, D.No:2-36-10, Perrajupeta, Kakinada -3,E.G.Dist A.P., E-mail:rakshanavarthamanam@gmail.com. Cell: 8886642222.9505554666